# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 455 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్,బుధవారం.03.09.2025 పేజీలు :6 వెల : రూ.4


## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# జస్టిస్ సుదర్శన్ రెడ్డితో భేటీ అయిన సీఎం రేవంత్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 2**

ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి సోమవారం తాజ్ కృష్ణాలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. సుదర్శన్‌రెడ్డితో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీలు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడారు.తెలుగు వాళ్లందరూ జస్టిస్ సుదర్శన్ రెడ్డికి అండగా నిలబడాలని, నీలం సంజీవ రెడ్డి, పీవీ నర్సింహారావు, నందమూరి తారక రామారావు,జైపాల్ రెడ్డి, వెంకయ్య నాయుడు జాతీయ రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించారని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు.

# పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలుసీఎం చంద్రబాబు!

**అమరావతి నివాస్ న్యూస్ సెప్టెంబర్02**

జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతు న్నాయి. రాజకీయ, సినీ ప్రముఖులు ఆయనకు సోషల్ మీడియా వేదికగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌లు ట్విటర్ వేదికగా పవన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ట్విటర్ వేదికగా పవన్ కల్యాణ్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. మిత్రులు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు హృదయపూ ర్వక జన్మదిన శుభాకాం క్షలు. అడుగడుగునా సామాన్యుడి పక్షం.. అణువణువునా సామాజిక స్పృహ.. మాటల్లో పదు ను.. చేతల్లో చేవ.. జన సైన్యానికి ధైర్యం.. మాటకి కట్టుబడే తత్వం.. రాజకీయాల్లో విలువలకు పట్టం.. స్పందించే హృదయం.. అన్నీ కలిస్తే పవనిజం అని నమ్మే అభిమానుల, కార్యకర్తల, ప్రజల దీవెనలతో మీరు నిండు నూరేళ్లూ వర్ధిల్లాలి. మరెన్నో విజయ శిఖరాలను అందుకోవాలి. పాలనలో, రాష్ట్రాభివృద్ధిలో మీ సహకారం మరువ లేనిది అని



తెలియజేస్తూ.. వైకు పుట్టినరోజు శుభాకాంక్షలు. అంటూ చంద్రబాబు నాయుడు పవన్ కల్యాణ్ కు పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు. మంత్రి నారా లోకేశ్ పవన్ కల్యాణ్‌కు ట్విటర్ వేదికగా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సూపర్ సిక్స్ భారీ బహిరంగ సభకు హెూం శాఖామంత్రి అనిత



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 2**

సీఎంగా చంద్రబాబు 30 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భం, స్త్రీ శక్తి పథకం విజయోత్సవంని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పిడుగురాళ్ల పట్టణంలో 30 వేల మందితో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన"సూపర్ సిక్స్ – సూపర్ హిట్" భారీ బహిరంగ సభకు హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో పాటు ఎమ్మెల్యేలు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనడం రాజ్యాంగ వ్యతిరేకం

**హనుమకొండ జిల్లా సెప్టెంబర్ 2 న్యూస్**

కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులుగా ఉంటూ లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనే వైఖరి తీసుకున్న సోయం బాబురావు,ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుల తీరుపై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరి ప్రకటించాలని హన్మకొండ గిరిజన సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నది. హన్మకొండ, లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించడం రాజ్యాంగ వ్యతిరేకం అని హన్మకొండ జిల్లా గిరిజన సంఘము కార్యదర్శి వంకుడొాతు వీరన్న అన్నారు. మంగళవారం రంనాగర్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పల్లకొండ శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వంకుడొాతు వీరన్న పాల్గొని ఓ ప్రకటన విడుదల చేశారు. గత పార్లమెంటు,అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బిజెపి పార్టీ పార్లమెంటు సభ్యుడిగా ఆనాడున్న సోయం బాబురావు ద్వారా లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేయిస్తూ గిరిజన తెగల్లో ఘర్షణ సృష్టించి లబ్ధి పొందిందని అన్నారు. కొంతమంది బిజెపి పార్లమెంటు సభ్యులతో సంతకాలు చేయించి ప్రధాని నరేంద్ర మోడీకి మెమొరాండం సమర్పించారని గుర్తు చేశారు. బిజెపి సహకారంతో సోయం బాబురావు లంబాడీలకు వ్యతిరేకంగా ఢిల్లీలో పెద్ద సభ నిర్వహించి రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారని అన్నారు. అదే సోయం బాబురావు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరి అదే వైఖరిని అనుసరిస్తూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో కలిసి లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సుప్రీం కోర్టులో కేసు వేయడం, ఆ పేరుతో విద్వేష ప్రసంగాలు చేస్తూ గిరిజన తెగల్లో ఘర్షణ సృష్టిస్తున్నారని ఆరోపించారు.వీరు వ్యక్తిగతంగా చేస్తున్నారా లేక కాంగ్రెస్ పార్టీ విధానమా అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా అనేకసార్లు సుప్రీంకోర్టు, హైకోర్టుల్లో కేసులు వేసి ఆధారాలు లేకపోవడంతో కేసును కొట్టివేశారని గుర్తుచేశారు.అయినా సోయం బాబురావు,తెల్లం వెంకట్రావు లాంటి కొంత మంది పరిష్కారం కానీ రాజ్యాంగ వ్యతిరేక డిమాండ్ ను పదే పదే ముందుకు తెస్తూ న్యాయస్థానాల్లో



కావాలని కేసులు వేస్తూ గిరిజనుల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. వీరికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే కోట్లాదిమంది ఆదివాసి గిరిజనుల హక్కులను, షెడ్యూల్ ప్రాంత రాజ్యాంగ హక్కుల్ని కాలరాస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన అటవీ సంరక్షణ నియమాల చట్టం 2023 కు వ్యతిరేకంగా పోరాడాలని హితవుపలికారు. షెడ్యూల్ ప్రాంతంలో 100% స్థానిక గిరిజనులకు రిజర్వేషన్ కల్పిస్తూ గత 25 ఏళ్లుగా అమలైన జీఓ నెంబర్ 3 సుప్రీంకోర్టు కొట్టి వేసి ఐదేళ్లు గడుస్తున్నా కొత్త జీవో కొరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఎందుకు పోరాడటం లేదని నిలదీశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 1/70 చట్టం, పీసా చట్టాలను నిర్వీర్యం చేస్తూ ఆదివాసీల భూములు, అటవీ సంపదను బడా కార్పొరేట్లకు, భూస్వాములకు కట్టబెడుతున్నా ఆ పార్టీలోని గిరిజన ప్రజాప్రతినిధులు ఒక్క మాట మాట్లాడటం లేదని విమర్శించారు. గిరిజన బంధు తరహాలో ప్రతి గిరిజన కుటుంబానికి 12 లక్షలు ఇస్తాం, ప్రతి గిరిజన గూడెం, తండాల పంచాయతీలకు ప్రతి ఏటా 25 లక్షలు ఇస్తాం, పోడు భూములకు హక్కులు కల్పిస్తాం, మైదాన ప్రాంతంలో ఐటిడీఏలను నిర్మిస్తాం, రిజర్వేషన్లను 10 నుండి 12 శాతానికి పెంచుతామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 15 రకాల హామీలపై గిరిజనులు పోరాడకుండా దృష్టిని మళ్లించడానికే కుట్రపూరితంగా ఆ పార్టీ వ్యవహరిస్తుందనే అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు.









# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా సింగపురం టవర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు భోజన పాత్రలు విరాళంగా ఇచ్చిన మాజీ కౌన్సిలర్ సంతోష్ రాథోడ్ డాక్టర్ వందన దంపతులు




**సంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 2 న్యూస్**

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా సింగపురం టవర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు భోజన పాత్రలు విరాళంగా ఇచ్చిన మాజీ కౌన్సిలర్ సంతోష్ రాథోడ్ డాక్టర్ వందన దంపతులు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా సింగాపురం టవర్ ప్రాంత ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మాజీ కౌన్సిలర్ సంతోష్ రాథోడ్ , డా. వందన,మాజీ కో ఆప్షన్ వెంకట్ రెడ్డి , మనోహర్ భోజన పాత్రలు విరాళంగా అందించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# తూర్పు తీరానికి లాజిస్టిక్ గేట్

గ్రేటర్ విశాఖ బ్యూరో : ఆంధ్రప్రదేశ్‌ను లాజిస్టిక్స్ రంగంలో భవిష్యత్తులో 'గేట్ వే ఆఫ్ ఈస్ట్ కోస్ట్'గా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. విశాఖ నగరంలోని నోవాటల్ హెూటల్‌లో మంగళవారం జరిగిన ఈస్ట్ కోస్ట్ మారిటైం లాజిస్టిక్స్ సమ్మిట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 62 మంది పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ ప్రతినిధులతో తొలి సెషన్ నడిచింది. 'షిప్ బిల్డింగ్ అండ్ లాజిస్టిక్స్'పై స్వయంగా సిఎం చంద్రబాబు రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. రెండో సెషన్ 'గ్లోబల్ ఫోరం సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫార్మేషన్ (జిఎఫ్ఎస్‌టి) ఆధ్వర్యాన జరగ్గా, సుమారు 200 మంది పారిశ్రామిక ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు ఉండాలన్నదే తమ ప్రభుత్వ విధానమన్నారు. ప్రతి పోర్టుకూ కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్నట్లు తెలిపారు.

# లోటస్ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 61 రకాల నైవేద్యాలను సమర్పించిన మహిళలు



**హనుమకొండ జిల్లా సెప్టెంబర్ 2 న్యూస్**

హనుమకొండ లోటస్ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా లోటస్ కాలనీ మహిళలందరూ గణేష్ మండపం వద్ద భక్తిశ్రద్ధలతో పూజలు చేసి 61 రకాల నైవేద్యాలను గణపతికి సమర్పించి పూజలు చేశారు. అలా చేసినందుకు మహిళలందరికీ లోటస్ కాలనీ కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు

# 2026-27 నుంచి తెలంగాణలో కొత్త విద్య విధానం అమలుకు ప్రణాళిక!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 2**

తెలంగాణ విద్యా విధా నాన్ని రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిం చింది ఈ మేరకు ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, చైర్మన్ గా మరో ఐదుగురు సభ్యులు గా కమిటీ ఏర్పాటు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది రేవంత్ రెడ్డి సర్కార్.. విద్యారంగంలో సంస్కర ణలే ప్రధాన లక్ష్యంగా ఈ కమిటీ అధ్యయనం చేసి అక్టోబర్ 30 లోపు నివేదిక అందించాలని ఆదేశించింది.. 2024 జూలైలో రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖలో సంస్కరణలకు మంత్రి శ్రీధర్ బాబు చైర్మన్ గా మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, సభ్యులుగా మంత్రి వర్గ ఉపసంఘాన్ని నియమిం చింది, ఆ కమిటీ సైతం జాతీయ విద్యా విధానం ఏ అంశాలను అమలు చేయవచ్చో వివరిస్తూ.. నివేదిక ఇవ్వాలని గత ఏడాది అధికారులను ఆదేశించింది, అయినా ఇప్పటివరకు నివేదిక ఇవ్వలేదు ఈ నేపథ్యంలో ప్రభుత్వం తాజాగా మరో కమిటీని నియమించింది. రాష్ట్ర సర్కార్, తాజాగా సొంత పాలసీ రూపకల్పన కోసం ఏడుగురు సభ్యుల తో కూడిన ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ సలహాదారు కేశవరావు,ఈ కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరించను న్నారు. సభ్యులుగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి, తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ అధ్యక్షుడు ఆకునూరి మురళి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు ఆచార్య బాలకిష్టారెడ్డి నియమితులయ్యారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా సభ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తారు. అవసరమైతే మరో సభ్యుడిని నియమిం చుకునే అధికారాన్ని ఛైర్మన్‌కు కల్పించారు. ఈ కమిటీ అక్టోబరు 30వ తేదీలోగా



తమ నివేదికను ప్రభుత్వానికి అందించాల్సి ఉంటుంది. తెలంగాణ రైజింగ్–2027' లక్ష్యానికి అనుగుణంగా కొత్త విద్యా విధానం ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. డిజిటల్ బోధన, నైపుణ్యాభివృద్ధి, ఆవిష్క రణలు, పరిశోధనలు, అంతర్జాతీయ అవకాశా లకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. పారిశ్రామిక రంగానికి, విద్యాసంస్థలకు మధ్య సంబంధాలు బలోపేతం చేసేందుకు తగిన సూచనలు చేయాలని కోరింది. పాఠశాల విద్య నుంచి ఉన్నత, సాంకేతిక విద్య వరకు అన్ని స్థాయిల్లో అవసరమైన సంస్కరణ లను ఈ కమిటీ సిఫారసు చేయనుంది.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యా వ్యవస్థను కాషాయీకరణ చేసేందుకే ఎన్‌ఈపీ– 2020ని ఏకపక్షంగా తీసుకొచ్చిందని పలు రాష్ట్రాలు విమర్శిస్తున్న విషయం తెలిసిందే. కర్ణాటక, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలు దీనిని తీవ్రంగా వ్యతిరేకించి సొంత విధానాలను రూపొందించు కుంటున్నాయి. ఇప్పటి వరకు తటస్థంగా ఉన్న తెలంగాణ సైతం ఇప్పుడు అదే బాటలో పయని స్తోంది.

# ఆర్టికల్ 342 (2) అనుసరించే లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్స్

**లంబాడీలను పలసవాదులు అని అనేవారు ముమ్మాటికి దేశద్రోహులే,**
**లంబాడీలది తెలంగాణలో వెయ్యి ఏళ్ల చరిత్ర ఉంది,**
**లంబాడీలపై దుష్ప్రచారం చేసే వారిపై క్రిమినల్ చర్య.**
**జాటోత్ కిషన్ నాయక్, లంబాడా జెఎసి, సమన్వయకర్త,**
**నంగారా బేరి, లంబాడి హక్కుల పోరాట సమితి ( ఎల్ హెచ్ పి ఎస్ ) జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు.**

నివాస్ న్యూస్ ప్రతినిధి



భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1950లో ఆర్థిక సమానత్వం కోసం రాజ్యాంగంలో పొందుపరివిన రిజర్వేషన్స్ నేపథ్యంలో కొన్ని గిరిజన తెగలను గుర్తించడం జరిగింది. ఒక తెగను గిరిజనులుగా గుర్తించడానికి కొన్ని ప్రత్యేకమైన అంశాలను రాజ్యాంగంలో పొందుపరిచారు. ఒక తెగ ను ఎస్టీగా గుర్తించాలంటే ఆతెగకు ప్రత్యేక సంస్కృతి, భాష, ఆచారాలు, అడవులు, కొండ కోనల్లో తిరుగుతూ అక్కడే వృత్తి చేసుకునే వారై ఉండాలి.

1956 కంటే ముందు తెలంగాణలో లంబాడాలు బీసీ-ఏ జాబితాలో ఉన్నారు. ఏపీలో 'సుగాలీల' పేరుతో లంబాడీలు ఎస్టీ జాబితాలో ఉన్నారు. ఏపీలో తెలంగాణ విలీనం అయిన తర్వాత ఒకే రాష్ట్రంలో లంబాడాలు బీసీ-ఏ మరియు గిరిజన తెగలో ఉండటం సరైంది కాదనే ఉద్దేశంతో లంబాడాలను కూడా ఎస్టీల్లో చేరుస్తూ నాటి కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ రాష్ట్ర ప్రభుత్వ సిఫారసుల మేరకు నిర్ణయం తీసుకున్నారు. అప్పటి వరకు ఆంధ్రా, రాయలసీమ లోని ఉమ్మడి గిరిజనులకు మరియు తెలంగాణలో ఉన్న కోయ, గోండు ఇతర తెగలకు ఉన్న 4శాతం రిజర్వేషన్లకు మరో 2శాతం కలిపి 6శాతముగా చేశారు.

భారత దేశంలో బంజారాలుగా గుర్తింపు ఉన్న ఈజాతి దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ప్రదేశాల్లో వివిధ పేర్లతో పిలవబడుతున్నారు. తెలంగాణా రాష్ట్రంలో ఈ బంజారాలను లంబాడీలు అని పిలుస్తారు. భారత దేశంలోని బంజారాలందరూ మాట్లాడేది ఒకే భాష, ఒకే రకమైన జీవన విధానం, సంస్కృతీ సాంప్రదాయాలు, వస్త్రధారణ కలిగి కులసమజానికి అనగా గ్రామాలు పట్టణాలకు దూరంగా నివసిస్తూ ఉంటారు మరియు మిగతా సమాజం ముందు బిడియ పడే లక్షణాలు కలిగి ఉన్న కారణంగా దేశంలోని బంజారాలందరు గిరిజనులుగా పిలువబడినారు.

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దళితులందరిని ఒకే ఎస్సీ కేటగిరీలో చేర్పించుకునే శక్తి ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి లాంటి గొప్ప వ్యక్తి బంజారాల్లో నాడు లేకపోవడమే నేడు బంజారాలందరూ దేశంలో వివిధ ప్రదేశాల్లో ఒకే ఎస్టీ కేటగిరి లో కాకుండా వివిధ కేటగిరిలో ఉంటూ దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. అంతేకాని మొదటి నుండి గోర్ బంజారాలు గిరిజనులు కాదని అనడం సత్యదూరం.

మరోసారి 1956 లోనూ ఆర్టికల్ 342-2 అనుసరించి ఎస్సీ, గిరిజన తెగల సవరణ చట్టం 63/1956, తేదీ 25.9.1956 పార్లమెంటు చట్టం చేసినప్పటికి హైదరాబాద్ సంస్థానంలో 13 గిరిజన తెగల్లో లంబాడీలు ఒక గిరిజన తెగగా గుర్తింపబడి ఉన్నను తెలంగాణ ప్రాంతం కలిగి ఉన్న హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్ లో విలీనం చేయద్యాంలో జాప్యం మరియు తెలంగాణలో ఉన్న లంబాడీల గురించి కేంద్రానికి సకాలంలో నివేదిక వెళ్ళక పోవటం మూలంగా తెలంగాణ లంబాడీలు ఎస్టీ జాబితాలోకి రాలేకపోయారు. భాషాప్రయుక్త రాష్ట్రాల ప్రాతిపదికన నవంబర్ 1,1956 లో ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ ఆంధ్ర రాయలసీమ లోను లంబాడీలు ఎస్టీలు గాను తెలంగాణ ప్రాంతాలు లంబాడి లను డిఎన్టి లుగా కొనసాగి నష్టపోయారు.

ఒకే రాష్ట్రంలో ఒకే సామాజిక వర్గానికి చెందిన ఆంధ్ర ప్రాంత లంబాడీలు గిరిజనులు గాను, తెలంగాణ ప్రాంత లంబాడీలు డినోటిఫైడ్ ట్రైబ్స్ (డిఎన్టీ) గా, ఆపై వెనుక బడిన తరగతులుగా 20 సంవత్సరాలు వివక్షకు గురయ్యారు. ఈ వివక్షను తొలగించి తెలంగాణలోని లంబాడీలకు న్యాయం చేయడానికి నల్గొండ జిల్లా లంబాడీ ఉపాధ్యాయులు స్వర్గీయ లూనావత్ నర్సింగ్ నాయక్, వరంగల్ జిల్లా నాయకులు స్వర్గీయ వాగ్యా నాయక్ , బాదావత్ రమణీ భాయి, హైదరాబాద్ వాస్తవ్యులు స్వర్గీయ స్వామీ నాయక్ , వాగ్యా నాయక్ మొదలగు వారి నాయకత్వంలో నాటి విధ్యార్థి నాయకులైన ధారావత్ రవీంద్రనాయక్ గారు, అమర్ సింగ్ తిలావత్ గారు మొదలగువారి సారధ్యంలో 20 సంవత్సరాలు తెలంగాణలో రిజర్వేషన్లు సాధించడానికి లంబాడి విద్యార్ధి యువజనులు ఉద్యమాలు నిర్వహించారు.

అదే సందర్భంలోభారత దేశంలోని అనేక రాష్ట్రాల నుండి కొన్ని కులాలు, జాతులను ఎస్సీ,ఎస్టీ జాబితాలో చేర్చాలని, తీసివేయాలని ఉన్న విజ్ఞప్తులను పరశీలించడానికి అనిల్.కే చంద్ర గారి సారధ్యంలో 33 మంది భారత పార్లమెంటు సభ్యులతో కూడిన ఒక ఉన్నత స్థాయి జాయింట్ పార్లమెంటు కమిటీ (JPC) ని నియమించడం జరిగింది. శ్రీఅనిల్. కె చందా, ఛైర్మన్ గారి ఆధ్వర్యంలో 33 సభ్యులతో కూడిన ఆ కమిటీ 22 సార్లు సమీక్షలు నిర్వహించి రిపోర్టు సమర్పించారు. ఈ రిపోర్టు ఆధారంగా తెలంగాణా లంబాడిలనే కాదు భారత దేశంలోని ఒక రాష్ట్రంలో ఒకే కులం లేదా జాతి ఒక ప్రాంతంలో ఎస్సీ,ఎస్టీలుగాను ఇంకో ప్రాంతంలో బీసీ (డిఎన్టీ) లుగాను ఉండకూడదని, అలా ఉన్న వారిని ఆయా రాష్ట్రాల్లో ఎస్సీ కులంలోనో, ఎస్టీ తెగలలోనో ఉండేవిధంగా ' Area Restriction Removal Act 1976 ' అనే బిల్లు తేవడం జరిగింది. 1976 లో The Scheduled Castes and Scheduled Tribes orders (Amendment) Act No%. 108/1976. 18-09-1976 ý Area Restrictions Removal Act ద్వారా తెలంగాణ లోని లంబాడీలతో పాటు ఎరుకల, యానాదిలు కూడా నాటి ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ గారి కేంద్ర క్యాబినెట్ లో చర్చించి పార్లమెంటరీ వ్యవస్థ ద్వారా భారత రాష్ట్రపతి ఆమోద ముద్ర ద్వారా గిరిజనులుగా గుర్తింపు పొందారు.

ఏరియా రిస్ట్రిక్షన్ రిమోవల్ యాక్ట్ బిల్లు అంటే ఒకే రాష్ట్రంలో ఒకే సామాజిక వర్గానికి చెందిన లంబాడీలు ఆంధ్ర ప్రాంతంలో గిరిజనులు గాను, తెలంగాణ ప్రాంతంలో డిఎన్టి (బీసీ) లుగా ఉండి 20 సంవత్సరాల పాటు గురైన వివక్షను తొలగించారే తప్ప కొత్తగా తెలంగాణ ప్రాంత లంబాడీలను పూర్వ గిరిజన హోదాను కల్పించారు.

DNT (DE NOTIFIED TRIBES) అంటే సిపాయిల తిరుగుబాటు అనగా1857 సమయంలో దేశంలోని ప్రత్యేక సంస్కృతీ సంప్రదాయాలు, వేషభాషలు కలిగి ఉన్న బంజారాలు బ్రిటిష్ పాలకులను ఎదిరించడం మూలంగా బంజారాలతో పాటు అలా ఎదిరించిన వారిని కట్టడి చేయడానికి నాటి బ్రిటీష్ ఇండియా ప్రభుత్వం క్రిమినల్స్ గా చిత్రీకరించి భారత బంజారాలను Criminal Tribes Act of 1871 జాబితాలో చేర్చారు. అంటే ఆంధ్ర, తెలంగాణ ప్రాంత లంబాడీలే కాదు, మొత్తం భారత దేశవ్యాప్త బంజారాలను నాటి బ్రిటిష్ ప్రభుత్వమే గిరిజనులుగా గుర్తించి, వారిపై Criminal Tribes Act ను ప్రయోగించి వేధించింది.

భారత దేశం స్వాతంత్ర్యం సాధించిన తర్వాత బ్రిటీషులు Criminal TribesNotify చేసి ఉన్న చట్టాన్ని భారత ప్రభుత్వం De-Notify చేసి De-Notified Tribes (DNT) అనే కొత్త గిరిజన జాబితాను రూపొందించడం జరిగింది.

ఆవిధంగా స్వాతంత్ర్యం ముందు నుండి హైదరాబాద్ సంస్థానంలో కూడా గిరిజనులుగానే గుర్తించబడిన తెలంగాణ ప్రాంత లంబాడీలను నాటి ప్రభుత్వాల తప్పిదాల ద్వారా జరిగిన వివక్షను కేంద్ర ప్రభుత్వం 1976 లో సవరించే వరకు లంబాడీ గిరిజనులను DNT కోటాలో కొనసాగినారు.

ఏమాత్రం అవగాహన లేని కొంతమంది కోయ, గోండు స్వార్థపర రాజకీయ నాయకులు మాత్రమే తెలంగాణలో వందల ఏండ్లుగా నివసిస్తున్న లంబాడీలపై దుష్ప్రచారం చేస్తూ తమ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు. గోల్కొండ కోట నిర్మాణం జరిగి సుమారు 400 సంవత్సరాలు దాటింది, ఆ కోటకు ఉన్న 8 ప్రధాన ధర్వాజల్లో ఒక ధర్వాజకు బంజార ధర్వాజ అని అప్పటి నిజాం నవాబులు పేరు పెట్టినారు అంటే అంతకు ముందు నుండే బంజారాలు ఈ హైదరాబాద్ రాష్ట్రంలో నివసిస్తుంట్లు రుజువవుతోంది లేకపోతే నవాబులు అపేరు పెట్టగలరా మరియు హైదరాబాద్ లోని బంజారాహిల్స్ ఏరియా మొత్తాన్ని లంబాడీలకు నిజాం నవాబులు రాసిచ్చిన చరిత్ర కళ్ళముందే ఉంది. బంజారాల ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గారు 1000 ఏళ్ల క్రితమే తెలంగాణాలో పర్యటించి లంబాడీలకు బోధనలు చేసినట్లు ఈ ప్రాంత తండాల్లో రుజువులు ఉన్నాయి.ఈవిధంగా వెయ్యి సంవత్సరాల క్రితమే ఈతెలంగాణ ప్రాంతలో స్థిరనివాసం ఏర్పరుచుకున్న లంబాడీలు తెలంగాణ ప్రాంతం యొక్క భూమిపుత్రులు. తెలంగాణ ప్రాంతం లంబాడీ బిడ్డలకు ప్రాణంతో సమానం కనుకనే తెలంగాణ విముక్తి కోసం జరిగిన నాటి రైతాంగ సాయుధ పోరాటం లో అనేక మంది సాయుదులై పోరాడి అమరులైనారు మరియు మలిదశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలోనూ 50 మంది వరకు లంబాడి బిడ్డలు తమ ప్రాణాలనే బలిచ్చారు.

మహారాష్ట్ర నుండి తెలంగాణకు లంబాడీలు వలస వచ్చినట్లు కొంతమంది రాజకీయ పార్టీలలోనీ కోయ, గోండు నాయకులు ఎంత మాత్రం అవగాహన లేకుండా నిరాధారంగా మాట్లాడుతున్నారు. ఇప్పటివరకు విద్యలో, ఉపాధిలో, రిజర్వేషన్ ఫలాలు కొద్ది మందికి మాత్రమే అందినాయి. ఆకొద్దిమందిని చూసి లంబాడీలందరూ అభివృద్ధిచెందారని ఎవరైనా భావిస్తే వారికి లంబాడి తండాల్లో ఉన్న పరిస్థితి పూర్తిగా తెలియదని అర్థంచేసుకోవాలి. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో లంబాడీలు ఎస్టీలు కాదని కేసు వేసి హైకోర్టు కొట్టివేయడంతో తిరిగి సుప్రీం కోర్టును ఆశ్రయించి గిరిజనుల్లో మరింత అశాంతిని నెలకొల్పుతున్నారు. రాజ్యాంగం ఆర్టికల్ 342 ను అనుసరించే రాష్ట్ర ప్రభుత్వ అసెంబ్లీ తీర్మానం ద్వారా పార్లమెంట్లో బిల్లు తీసుకురావటం ద్వారా లంబాడీలు గిరిజన జాబితాలోకి వచ్చారు. తెలుగు రాష్ట్రాల్లోనీ ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో అమల్లో ఉన్న జి.ఓ నెంబర్.3 ను ప్రకారం 100% విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్స్ ఉన్న జి.ఓ ను కోర్టు రద్దుచేస్తే ఏనాడు కూడా కోయ, గోండు రాజకీయ నాయకులు మాట్లాడలేదు, ఏజెన్సీ ప్రాంతం మొత్తం పరాయీకరణ చెందుతున్న, ఏజెన్సీ లో గిరిజనుల భూములు అగ్రవర్ణాల వారు స్వాధీనం చేసుకున్న ఏనాడు కోయ, గోండు రాజకీయ నాయకులు మాట్లాడారు. పోడు భూముల పట్టాల గురించి ఎరుగరు. కానీ లంబాడీలు మాత్రమే ఆదివాసీలను కలుపుకొని అటవీ హక్కుల కోసం పోరాడిన చరిత్ర ఉంది. నిజమైన తెలంగాణ భూమి పుత్రులైన లంబాడీలను వలసవాదులని ఎవరైనా ఆరోపిస్తే అది దేశద్రోహం కిందికి వస్తుంది. అలాంటి వారిపై క్రిమినల్ చర్యలకు వెనుకడం అవసరమైతే భరతం పడతాం. పాలకులు, ప్రజాస్వామిక వాదులు,పౌరసమాజం, అధికారులు, మేధావులు గమనించి గిరిజనుల మధ్య ఉన్న సంక్లిష్టమైన సమస్యను మేమెంతమందిమో మాకు అంత వాటా అనే సామాజిక న్యాయ సూత్రంతో పరిష్కరిస్తే సమస్య తొలగిపోతుంది దీనికి అదొక్కటే ఏకైక మార్గం.

# ఇద్దరు నూతన జాతీయ ప్రతినిధులను నియమించిన క్రైస్తవ హక్కుల రక్షణ సమితి

నివాస్ న్యూస్ ప్రతినిధి





బిషప్.డా. అమృత్ కుమార్‌ను జాతీయ సాంస్కృతిక సంయుక్త కార్యదర్శిగా, శ్రీ రమణ తిమోతిని జాతీయ మీడియా ఇన్‌చార్జిగా నియమించారు. ఈ నియామక ఉత్తర్వులను సమితి జాతీయ అధ్యక్షుడు మరియు వ్యవస్థాపకులు బిషప్. డా. యిర్మీయా జారీ చేశారు.

ఈ సందర్భంగా క్రైస్తవ హక్కుల రక్షణ సమితి జాతీయ ఉపాధ్యక్షులు %ఆ% సౌత్ ఇండియా ఇన్‌చార్జి బిషప్. డా. పీటర్ నాయక్ లకావత్ మాట్లాడుతూ, దేశంలో క్రైస్తవులపై జరుగుతున్న అన్యాయమైన దాడులను ప్రతి భారతీయ పౌరుడు మానవత్వంతో ఖండించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండకు చెందిన బిషప్ డా. అమృత్ కుమార్‌కు సాంస్కృతిక సంయుక్త కార్యదర్శి పదవి, రమణ తిమోతికి మీడియా కన్వీనర్ పదవికి సంబంధించిన నియామక పత్రాలను అధికారికంగా అందజేశారు.

పాస్టర్ సునీల్ పిడుగు, జాతీయ ప్రతినిధి, మాట్లాడుతూ క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ఖండించడం మాత్రమే కాకుండా, ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడానికి రాజ్యాంగబద్ధమైన శాంతియుత ఉద్యమాలు జరపనున్నామని తెలిపారు. అనంతరం ఆయన కొత్తగా నియమించబడిన నాయకులకు అధికారిక గుర్తింపు కార్డులను అందజేశారు.

పాస్టర్ నెహెమ్యా, జాతీయ మీడియా కన్వీనర్, మాట్లాడుతూ ఇటీవల దేశంలోని అనేక ప్రాంతాలలో క్రైస్తవులపై దాడులు పెరుగుతున్నాయని, ఇటువంటి సంఘటనలు వ్యక్తుల మౌలిక స్వేచ్ఛను హరించడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. దాడులపై కేసులు నమోదు చేయడంలో కూడా ప్రభుత్వాలు వెనకడుగు వేస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంలో బిషప్ డా. అమృత్ కుమార్ మరియు శ్రీ రమణ తిమోతి జాతీయ అధ్యక్షుడు మరియు కమిటీ సభ్యులకు తమపై నమ్మకం ఉంచి జాతీయ స్థాయి బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, క్రైస్తవ హక్కుల రక్షణ కోసం అంకితభావంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు.

# ప్లాస్టిక్ పెనులకు చెక్ పెడదాం పర్యావరణాన్ని రక్షించుకుందాం.




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా .ప్లాస్టిక్ 300 ఏళ్ల నుండీ 10, 20 లక్షల సంవత్సరాలు గా పంచభూతాలైన ప్రకృతిని నాశనం చేస్థాయని, చేస్తున్నా ప్లాస్టిక్ పెన్నులకు చెక్ పెడదాం. పేపర్ పెన్నులు వాడి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం జనవిజ్ఞానవేదిక / విజ్ఞానదర్శిని, ఎస్ఎఫ్ఐ సంఘాలు ఆత్మకూరు మండలంలో మొదటిసారిగా ప్లాస్టిక్స్ పెన్నుల తయారీ వాడకంలో వాడే లిపాలిప్రొపైలిన్ భయంకర క్యాన్సర్ కారకం అనీ అందుకే ప్లాస్టిక్ పెన్నులకు బదులుగా పర్యావరణాన్ని కాపాడే పేపర్ పెన్నులను అన్ని ప్రభుత్వ ప్రైవేటు స్కూళ్లలో జిహెచ్ఎం హెచ్ఎంలు ప్రిన్సిపల్స్ విద్యార్థులు ఉపయోగించి పర్యావరణాన్ని కాపాడే రక్షకులుగా పర్యావరణ ప్రేమికులుగా ముందుకు రావాలని ఆత్మకూరు మండలం పిన్నంచర్ల హై స్కూల్ లో హెడ్ మాస్టర్ ఆంజనేయులు సార్, భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లాల ఉపాధ్యక్షులు కే. రాఘవ, జన విజ్ఞాన వేదిక విజ్ఞాన దర్శిని కే.యం మహేందర్, జిల్లా కమిటీ సభ్యులు రమేశ్ పిన్నంచర్ల హెడ్మాస్టర్ తోటి ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో మొదటగా ఓపెన్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు అలాగే మండలములో వివిధ విద్యాసంస్థలు పర్యావరణం కాపాడడంలో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ తరగతుల విద్యార్థినీ విద్యార్థులు పర్యావరణం కాపాడడం కోసం ముందుకు వచ్చి కృషి చేస్తామని చెప్పడం జరిగిందనీ అన్నారు. ప్లాస్టిక్ కరగడానికి భూమిలో 300 సంవత్సరాల నుంచి 10, 20 లక్షల సంవత్సరాల వరకు అలాగే ఉండి ఎన్నో రకాల వ్యాధులను కలుగజేసి దాని కారణంగా సకల జీవరాసులకు పర్యావరణానికి ఎంతో భారీ నష్టాలు కలుగజేస్తాయని, మనిషి ఆయుష్షు తక్కువ చేసే వస్తువులలో ప్లాస్టిక్ వాడకమే ముందు ఉందని చెప్పడంలో ఎలాంటి సందేహంమే లేదని ఇప్పటికే భూగోళ పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు కనుక పర్యావరణాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యతగా ఈ సంవత్సరం నుంచి ఆత్మకూరు మండలంలో ప్రతి స్కూల్లో విద్యా సంస్థలలో పేపర్ పెన్నులను వాడాలని, ప్లాస్టిక్ పెన్నులను తగ్గించీ పర్యావరణాన్ని కాపాడడం కోసం అందరూ కూడా కర్తవ్యంతో ముందుకు వచ్చి తరతరాల వారసత్వాన్ని మానవుల ఆయుష్షుని ఆయు ప్రమాణాలను కాపాడుకోవాల్సిన అత్యవసరం ఎంతైనా మన అందరిపై ఉందనీ సకల జనులకు చైతన్యము అందించే మేధావులు ఉపాధ్యాయులు అధ్యాపకులు ముందుకు వచ్చీ ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి పశుసంవర్ధక, డైరీ, యువజన, క్రీడా. శాఖా మాత్యులు, స్థానిక ఎమ్మెల్యే లు కలెక్టర్ లు రాష్ట్ర ప్రభుత్వం కూడా రీసైక్లింగ్ చేసే మెషిన్ లను ఏర్పాటు చేసి ఈ మంచి కార్యక్రమాన్ని ఒక్క ముందడుగుతోనే వేయాలని వేయించాలని ఈ సందర్భంగా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఎఫ్ ఐ, జన విజ్ఞాన వేదిక, విజ్ఞాన దర్శిని సంఘాల నేతలూ మరియు ఉపాధ్యాయులు పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారన్నారు ఇందులో స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు..

# మక్తల్ నియోజకవర్గంలో ఘనంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

నివాస్ న్యూస్ ప్రతినిధి. నారాయణ జిల్లా మక్తల్ నియోజకవర్గం లో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినంను పురష్కరించుకుని పవన్ కళ్యాణ్ నిజాయితీ దేశనిర్మాణం లో సనాతన ధర్మం కోసం సమాజం కోసం పాటు పడే ఒక గొప్ప నాయకుడు అలాంటి మా నాయకుడి అడుగుజాడలో నడిచి మా ఆరాధ్య దైవం పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో దేశానికి సేవ చేసే శక్తి ఇవ్వాలని మక్తల్ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ అధ్వర్యంలో ముందుగా పడమటి ఆంజనేయస్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి తదనంతరం మక్తల్ శ్రీ రఘు ప్రసన్న భట్ అనాకులం గోశాలలో గోమాతలకు రాజేష్ కుమార్ అందించిన పళ్లు పూజా సామగ్రి తో పూజ నిర్వహించడం జరిగింది అనంతరం శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయ0లో అన్నదాన వితరణ చేయడం జరిగింది అక్కడినుండి పార్టీ కార్యాలయానికి చెరుకొని కేక్ కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున జనసైనికులు పాల్గొనడం జరిగింది




# మక్తల్ లో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నల్లబ్యాడ్జీ తో నిరసన

**సిబిఐ విచారణను ప్రభుత్వం వెంటనే.ఉపసంహరించుకోవాలి**
**మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్**



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం సిబిఐ విచారణలను ఆదేశించడాన్ని నిరసిస్తూ మంగళవారం ఉదయం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జుట్ల చిన్న హనుమంతులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధానమంత్రి మోదీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో చేతులు కలిపి తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీయడం కోసం ముగ్గురు కలిసి కుట్ర పన్నుతున్నారని వారు ఆరోపించారు కాలేశ్వరం ప్రాజెక్టును మూసి వేయడంతో గోదావరి నీళ్లను ఆంధ్ర ప్రాంతానికి తరలించకపోవడానికి ఈ తతంగమంతా నడుస్తుందని వారన్నారు ఈకేసును రాష్ట్ర ప్రభుత్వం వెంబడే ఉపసంహరించుకోకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాబోయే రోజులో మరింత ఉధృతంగా ఆందోళన కార్యక్రమాలను చేపడతామని వారు హెచ్చరించారు అనంతరము డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికివారు వినపత్రాన్ని అందజేశారు అంతకుముందు స్థానిక మాజీ శాసనసభ్యుడు చిట్టెం రామ్మోహన్ రెడ్డి స్వగృహం నుంచి బిఆర్ఎస్ శ్రేణులు సైకిల్ మోటార్ ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమాన్ని అంబేద్కర్ చౌరస్తా వద్దకు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ప్రతాపరెడ్డి శ్రీనివాస్ గౌడ్ వెంకటేశ్వర్ రెడ్డి శేఖర్ రెడ్డి నరసింహా యాదవ్ బోయ లక్ష్మన్ వసంత్ గౌడ్ నారాయణరెడ్డివెంకటయ్య గౌడ్ వసంత్ గౌడు లక్ష్మణ్ మాజీ ఎంపిటిసిలు అసిరెడ్డి వెంకటయ్య నర్సిరెడ్డి గుడిగండ్ల తిరుపతయ్య మాజీ కౌన్సిలర్ అన్వర్ హుస్సేన్ మంతన్గోడు ఆశప్ప సుదర్శన్ గౌడ్ చందాపూర్అశోక్ గౌడు జుట్లశంకర్ జుట్ల సాగర్ రఘు పూజారి కురుమయ్య సిద్దు శ్రవణ్ కుమార్ శివారెడ్డి వన్యకారి రాజు అశోక్ శ్రీధర్ భాష బాలప్ప తిరుమలేష్ గౌడ్ సిద్దు మనన్ కురువ భూత్పూర్ నరసింహులు తిరుమలేష్ గౌడ్ సత్యనారాయణ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ ఎలిగండ్ల బాలప్ప తదితరులు పాల్గొన్నారు

# కురుస్తున్న వర్షాలకు ధ్వంసం అవుతున్న రోడ్లు. చోద్యం చూస్తున్న ఆర్ అండ్ బి అధికారులు

## సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం పూల్ మామిడి బిజ్వార్ గ్రామల రాకపోకలకు భారీగా రోడ్డు గుంతలు పడి ఇబ్బంది పడుతున్న ప్రజలు.ఇటీవల ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రోడ్లన్నీ ధ్వంసం అవుతున్నాయని ముందే గుంతల మయంగా ఉన్న రోడ్లు ఆపై వర్షాకాలంలో వర్షాలు పడటంతో మరింత ప్రమాదకరంగా మారాయని మరమ్మతులు చేయాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మండల పరిధిలోని పులి పులిమామిడి,బిజ్వార్, అవసలోని పల్లి గ్రామాల మధ్య బీటీ రహదారి గుంతల మయంగా మారడంతో వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నారని తెలిపారు.కురుస్తున్న వర్షాలకు రహదారిపై గల గుంతలలో నిండిన నీళ్లను గమనించకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు.రాత్రి సమయంలోనైతే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.ఈ రహదారిపై నిత్యం ప్రయాణించే ప్రయాణికులకు ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇన్ని జరుగుతున్న సంబంధిత శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన అసహనం వ్యక్తం చేశారు.తక్షణమే ఆర్ అండ్ బి అధికారులు ధ్వంసం అయిన రహదారులను గుర్తించి మరమ్మతులు చేపట్టి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

# నూతన రేషన్ కార్డుల లబ్ధిదారుల కళ్ళల్లో అంతులేని సంతోషం

## రేషన్ కేంద్రాల వద్ద సన్న బియ్యం తీసుకున్న లబ్ధిదారులు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. సీఎం రేవంత్, మంత్రి వాకిటి శ్రీహరి కు ధన్యవాదాలు తెలిపిన రేషన్ లబ్ధిదారులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏకంగా దశాబ్ద కాలం పాటు నూతన రేషన్ కార్డులు మంజూరు చేయకుండా, టిఆర్ఎస్ హయాంలో ఎంతో ఇబ్బందులు పడ్డ పేద ప్రజలు... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన రేషన్ కార్డుల మంజూరీతో పట్టరాని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా నూతనంగా మంజూరైన రేషన్ కార్డుల లబ్ధిదారులకు ఈ నెల నుంచే రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్న సందర్భంగా...మక్తల్ పట్టణంలోని అన్ని రేషన్ కేంద్రాల వద్ద కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులను కలవగా...వారు పట్టలేని సంతోషం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి కు ధన్యవాదాలు చెబుతున్నారు. టిఆర్ఎస్ హయాంలో గత 10 సంవత్సరాల నుంచి నూతన రేషన్ కార్డుల కోసం కళ్ళు కాయలు కాసేలాగా ఎదురు చూసామని, అయినా కూడా రేషన్ కార్డులను మంజూరు చేయలేదని... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడంతో పాటు రేషన్ సరుకుల పంపిణీ ప్రారంభమైందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రేషన్ షాపులలో కేవలం దొడ్డు బియ్యాన్ని పంపిణీ చేయగా... తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నాణ్యమైన సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నారని, ఇందుకు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలకు రేషన్ లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. కేవలం మక్తల్ పట్టణంలోనే దాదాపు 1000 వరకు నూతన రేషన్ కార్డులు మంజూరు కాగా.. నియోజకవర్గ వ్యాప్తంగా వేలాది సంఖ్యలో నూతన రేషన్ కార్డులు మంజూరై, రేషన్ బియ్యం పంపిణీ కూడా ప్రారంభమైనట్లు తెలిపారు. గతంలో రేషన్ కార్డుల కోసం పేద ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే నూతన రేషన్ కార్డుల ప్రక్రియ ప్రారంభించి, విజయవంతంగా దాదాపుగా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను మంజూరు చేసి, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని మరోసారి నిరూపించుకుందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు బి.గణేష్ కుమార్, ఏ. రవికుమార్ కట్ట వెంకటేష్ , మందుల నరేందర్, బోయ వెంకటేష్, కున్ని నాగేందర్ ,వాకిటి శ్యామ్, వర్కూర్ ఆంజనేయులు ,మిస్కిన్ నాగరాజ్, కల్లూరి గోవర్ధన్ , ఆత్మూరు వెంకట్ రెడ్డి ,అబ్దుల్ రెహమాన్, ఫయాజ్, టీవీ9 వెంకటేష్ , నరసింహులు గౌడ్, అశోక్ గౌడ్, వాకిటి భీమేష్, వాకిటి కృష్ణ ,భాస్కర్ , సురేష్ కుమార్, నరసింహ, వాకిటి ప్రవీణ్, భీమేష్, అనాజ్, రేషన్ డీలర్లు గోవిందు , సుధాకర్ రెడ్డి , మిఠాయి సాయి , మహాదేవమ్మా , వట్టం శేఖరయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి హరిత దీక్షుడు ఎండి అఫ్గాన్ జైది కి అవార్డును ప్రధానం చేసిన ఉషోదయ స్టూడియోస్

## అభినందించిన మన్ కి బాత్ కె.ఎన్ రాజశేఖర్, ప్రకృతి ప్రేమికులు



నివాస్ న్యూస్ కొత్తగూడెం

ఉషోదయ స్టూడియోస్ హైదరాబాద్ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన వేడుకలలో ఈ సంస్థ అధ్యక్షులు అల్లూరి విల్సన్ మరియు ప్రముఖుల చేతుల మీదుగా అవార్డు తీసుకున్న, ప్రకృతి హరిత దీక్షుడు,రామవరం పరిరక్షణ సమితి అధ్యక్షులు మహమ్మద్.ముస్తఫా పర్వీన్ల మనవడు,అమన్ రేష్మల కుమారుడు ప్రకృతి ప్రేమికుడు చిరంజీవి ఎం డి.అఫాన్ జైదీ కి ప్రకృతి హరిత దీక్ష గ్రూపు గౌరవ సభ్యుల తరపున అభినందనలు తెలియజేసారు. తను చేస్తున్న ప్రకృతి సేవల్ని కొనియాడారు. ఈ చిన్నోడు ఈ సందర్భంగా అతిధులకు మొక్కలను అందజేశాడు, మోడర్న్ ఈక్రా స్కూల్ ( రామవరం) చదువుకుంటున్న చిరంజీవి ఎం డి.ఆఫాన్ జైదీ భవిష్యత్తులో మరి ఎన్నో ఇటువంటి ఉత్తమ అవార్డులు తీసుకోవాలని మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపిన ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపక అధ్యక్షులు మన్ కీ బాత్ కె.ఎన్ రాజశేఖర్,మరియు ప్రకృతి ప్రేమికుడు ప్రేమికులు మోడ్రన్ ఇక్రా స్కూల్ కరస్పాండెంట్ అబ్దుల్ బాసిత్, బరిగెల భూపేష్ కుమార్, డాక్టర్ సుగుణ రావు,గౌస్ బాయ్,తూముల శ్రీనివాస్ బాలు నాయక్, తదితరులు.

# సి పి ఎస్ ని రద్దు చేసి,పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలి: ఏటిఏ జిల్లా ప్రధాన కార్యదర్శి యన్.సత్యనారాయణ



నివాస్ న్యూస్ దుమ్ముగూడెం

దుమ్ముగూడెం మండలం ఏ జి ఎచ్ ఎస్ ఆర్లగూడెం మరియు మంగువాయి బాడవ పాఠశాలల నందు పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమాలలో ఏటిఏ జిల్లా ప్రధాన కార్యదర్శి నానమాద్రి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే సి పి ఎస్ ని రద్దు చేయాలని,రాజకీయ నాయకులు 5ఏండ్లు పని చేస్తే ఒకటి,రెండు,మూడు,నాలుగు పెన్షన్ ఇస్తున్నారని, 30 సంవత్సరాల పైబడి పని చేసిన ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వకపోవడం దారుణమని, ఉద్యోగుల భద్రత అగమ్య గోచరంగా మారిందని,ఓ పి ఎస్ ఉద్యోగస్తులు మరణిస్తే వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆరోపించారు.తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సిపిఎస్ విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏటిఏ జిల్లా ఉపాధ్యక్షులు తోలెం వెంకటేశ్వర్లు,ప్రేమ్ కుమార్, వీరమ్మ, హెచ్ ఎం పాయం పార్వతి,శ్రీనివాసరావు, రమేష్,ఆపక పార్వతి, రాజేశ్వరి,కృష్ణకుమారి, భాస్కర్,నాగేశ్వరరావు,రవి, సంగీత,రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 2

గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించింది. ఈ మేరకు ప్రకటన రిలీజ్ చేసింది. అంతకుముందు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఎన్నికైన కోదండరాం, ఆమీర్ అలీ ఖాన్ నియామకాన్ని సుప్రీంకోర్టు రద్దు చేస్తూ తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే.

# కడప కమలాపురంలో 12 కోట్ల నిధులు మంజూరు





కడప జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 2

కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రులో రూ.12కోట్ల రూసా నిధులతో నిర్మించిన ఆధునాతన ఆదర్శ డిగ్రీ కళాశాల భవనాలను ప్రారంభించాను. పిఎం ఉష పథకంలో భాగంగా నిర్మించిన అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ను కూడా ప్రారంభించాను. అనంతరం బిఎ ఎకనమిక్స్ ద్వితీయ సంవత్సరం తరగతి గదిని పరిశీలించాను. విద్యాపరంగా నాణ్యత పెంచడానికి మంత్రిగా నేను ఏంచేయాలో చెప్పాల్సిందిగా విద్యార్థులను సూచనలు అడిగాను. విద్యార్థులు స్పందిస్తూ ఫ్యాకల్టీ పెంచాలని కోరారు.

ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామని చెప్పాను.

# ఇడుపులపాయలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమం.

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్



సెప్టెంబర్ 2 వైఎస్సార్ ఘాట్ వద్ద మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత శ్రీ వైఎస్ జగన్ ఘన నివాళి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న వైఎస్ కుటుంబ సభ్యులు దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా మాజీ సీఎం శ్రీ వైఎస్ జగన్ కుటుంబ సభ్యులతో కలిసి ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్‌లో ఘనంగా నివాళులు అర్పించారు. మత పెద్దలు నిర్వహించే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. సంక్షేమ ప్రదాత.. అభివృద్ధి విధాత.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ కుటుంబ సభ్యులు ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి సతీమణి శ్రీమతి వైఎస్ విజయమ్మ, శ్రీమతి వైఎస్ భారతి, ఇతర కుటుంబ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నేతలు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని మహానేతను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వైఎస్సార్ ఘాట్ వద్ద పూలమాలలు ఉంచి అంజలి ఘటించారు.

# కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్న కవిత సర్వత్ర ఉత్కంఠ

## బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్‌కు గురైన ఎమ్మెల్సీ కవిత ఎమ్మెల్సీ పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసే యోచన సొంతంగా కొత్త రాజకీయ పార్టీ పెట్టనున్నట్లు ప్రచారం

హైదరాబాద్ నివాస్ న్యూస్




సెప్టెంబర్ 2 తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి ఆ పార్టీ ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేశారు. ఈ నేపథ్యంలో, కవిత సంచలన నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు, తన ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేయాలని ఆమె దాదాపుగా నిర్ణయించుకున్నట్లు సమాచారం. బీఆర్ఎస్ పార్టీ తనపై అనర్హత వేటు వేయాలని ఫిర్యాదు చేయకముందే, తానే స్వయంగా ఎమ్మెల్సీ పదవిని వదులుకోవాలని కవిత యోచిస్తున్నారని ఆమె సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. పార్టీతో అన్ని సంబంధాలను పూర్తిగా తెంచుకోవాలనే ఉద్దేశంతోనే ఆమె ఈ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. సస్పెన్షన్ అనంతరం తన ముఖ్య అనుచరులతో విస్తృతంగా చర్చలు జరిపిన కవిత, ఈ మేరకు ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఇంతటితో ఆగకుండా, త్వరలోనే సొంతంగా కొత్త రాజకీయ పార్టీని ప్రకటించే యోచనలో కవిత ఉన్నట్లు ఆమె అనుచరులు బలంగా చెబుతున్నారు. దీనిపై పూర్తి స్పష్టత ఇచ్చేందుకు ఆమె రేపు మీడియా సమావేశం ఏర్పాటు చేయనున్నారు. కవిత ఎలాంటి ప్రకటన చేయనున్నారనే ఉత్కంఠ సర్వత్ర నెలకొంది.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల




హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 2 జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉప ఎన్నికల సన్నాహకాలు మొదలయ్యాయి. ఇటీవల ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మరణంతో ఆ నియోజకవర్గానికి ఉప ఎన్నికలు తప్పనిసరి అయ్యాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్ల ముసాయిదా జాబితాను విడుదల చేసింది. మొత్తం 3,92,669 మంది ఓటర్లు ఈ జాబితాలో ఉన్నారని అధికారులు వెల్లడించారు. ఇందులో పురుష ఓటర్లు 2,04,288 మంది, మహిళా ఓటర్లు 1,88,356 మంది కాగా, మూడవ లింగానికి చెందిన వారు 25 మంది ఉన్నారు. ఈ నియోజకవర్గంలో 139 లొకేషన్లలో 407 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు సమాచారం. ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు, కొత్త ఓటర్ల నమోదు కోసం సెప్టెంబర్ 17 వరకు అవకాశం కల్పించారు. సెప్టెంబర్ 25లోపు ఫిర్యాదులు, అర్జీల పరిష్కారం పూర్తిచేయనున్నారు. అనంతరం సెప్టెంబర్ 30, 2025న తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల దృష్ట్యా ఈ ఓటర్ల జాబితా అత్యంత కీలకంగా భావిస్తున్నారు.

# గత ప్రభుత్వ తీరుతో కుంటుపడిన అభివృద్ధి

ఉండి : నిధులను పక్కదారి పట్టించి అభివృద్ధి కుంటుపడేలా చేసిన ఘనత గత ప్రభుత్వానిదని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. ఉండి మార్కెట్ యార్డులో మంగళవారం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథులుగా శ్రీనివాసవర్మ, డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణరాజు, క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ వేగేశ్న సూర్యనారాయణరాజు, రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ, ఏపిఐఐసి ఛైర్మన్ మంతెన రామరాజు పాల్గొన్నారు. నూతన ఛైర్మన్, వైస్ ఛైర్మన్, సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ మాట్లాడుతూ పుంత రోడ్లు అభివృద్ధి లేక అధ్వానంగా తయారయ్యాయన్నారు. డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామ కృష్ణరాజు మాట్లాడుతూ స్వాహా చేసే ప్రభుత్వానికి ప్రజలు స్వస్తి పలికారని, ఆహా అనిపించేలా పని చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు మద్దతు పలుకుతున్నారన్నారు. త్వరలోనే పుంత రోడ్లు పునర్నిర్మించి వారి ఉన్నతికి కృషి చేయాలని ఎఎంసి పాలకవర్గానికి సూచించారు. ఎఎంసిలోనే అగ్రికల్చర్ ల్యాబ్ ఉందని, దానిని పూర్తిస్థాయిలో పునరుద్ధరించి అక్టోబర్ రెండో తేదీకి రైతులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కెవికెలోని మత్స్య పరిశోధనా స్థానం ప్రయోగశాలకు రూ.ఐదు కోట్లు విలువైన పరికరాలు వచ్చాయని, వాటినీ అక్టోబర్ రెండో తేదీకి రైతులకు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. జనసేన నేత నాగరాజుకు సముచిత స్థానం కల్పించేలా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి ఇవ్వాల్సిందిగా ఇప్పటికే తాము రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపించానని తెలిపారు.

# తండ్రి హరికృష్ణను తలుచుకుంటూ జూనియర్ ఎన్టీఆర్ ఎమోషనల్ ట్వీట్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 2**

తండ్రి హరికృష్ణ 69వ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ భావోద్వేగ పోస్ట్ 'నా అస్తిత్వం, వ్యక్తిత్వం, ధైర్యం మీరే' అంటూ తండ్రికి నివాళి 2018 ఆగస్టు 30న రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హరికృష్ణ దివంగత నటుడు, తన తండ్రి నందమూరి హరికృష్ణ 69వ జయంతి సందర్భంగా యంగ్ టైగర్ ఎన్టీఆర్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. తండ్రిని స్మరించుకుంటూ ఆయన సోషల్ మీడియాలో పెట్టిన ఓ పోస్ట్ అభిమానులను కదిలిస్తోంది. తన జీవితంలో తండ్రి స్థానం ఏమిటో వివరిస్తూ ఎన్టీఆర్ హృదయానికి హత్తుకునేలా నివాళి అర్పించారు. ఈ అస్తిత్వం మీరు. ఈ వ్యక్తిత్వం మీరు. మొక్కవోని ధైర్యంతో కొనసాగే మా ఈ ప్రస్థానానికి నేతృత్వం మీరు. ఆజన్మాంతం తలుచుకునే అశ్రుకణం మీరే" అంటూ తండ్రితో తనకున్న అనుబంధాన్ని ఎన్టీఆర్ అక్షరాల్లో పంచుకున్నారు. ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తారక్ అభిమానులు, నెటిజన్లు హరికృష్ణను గుర్తుచేసుకుంటూ కామెంట్లు పెడుతున్నారు.

# సొంత పార్టీ కార్యకర్తలను కలిసేందుకు వీఐపీ పాసులా? జగన్ తీరుపై లోకేశ్ సెటైర్లు




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 2**

తన సొంత నియోజకవర్గం పులివెందుల పర్యటనలో వైకాపా కార్యకర్తలకు మాజీ సీఎం వైఎస్ జగన్ వీఐపీ పాసులు జారీ చేయడంపై మంత్రి లోకేశ్ ఎక్స్ వేదికగా వ్యంగ్యాస్త్రాలు విసిరారు.

# ఐ ఎఫ్ ఎస్ లకు పోస్టింగులు. సీఎం, డిప్యూటీ సీఎం అభినందనలు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 2**

క్యాడర్–2023 బ్యాచ్ ఐఎఫ్ఎస్ .అధికారులకు ప్రభుత్వం పోస్టింగులు ఇచ్చింది. ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకర్ కొల్లూరు వెంకట కాంత్కు వెంకటగిరి సబ్ డి ఎఫ్ గా, కొప్పుల బాలరాజుకు లక్కవరం సబ్ డి ఎఫ్ ఓగా, నీరజ్ హన్స్కు డోర్నాల సబ్ డి.ఎఫ్.ఓగా, గరుడ్ సంకేత్ సునీల్కు ప్రొద్దుటూర్ సబ్ డీఎఫ్ఓ.గా, బబితా కుమారికి గిద్దలూరు సబ్ డి ఎఫ్ ఓ.గా పోస్టింగులు ఇచ్చింది. వీరంతా సీఎంచంద్రబాబు, డిప్యూటీ సీఎం. పవన్ను మర్యాదపూర్వకంగా కలవగా వారు అభినందించారు.

# లక్షలాది మంది ప్రజల హృదయాల్లో పవన్‌కు చోటుప్రధాని




**ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 2**

అమరావతిజనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ప్రధాని నరేంద్రమోదీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. లక్షలాది మంది ప్రజల హృదయాల్లో పవన్ చోటు సంపాదించుకున్నారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలనపై అద్భుతంగా దృష్టి సారిస్తూ ఎన్డీయేను బలోపేతం చేస్తున్నారన్నారు. పవన్ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రధాని ఆకాంక్షించారు.

# స్మితా సభర్వాల్‌పై చర్యలు తీసుకోండి పీసీ ఘోష్ కమిషన్ సిఫార్సు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 2**

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించబడిన మూడు కీలక బ్యారేజీల (అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ) వ్యవహారంలో సీనియర్ ఐఏఎస్ అధికారి, మాజీ ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి స్మితా సభర్వాల్‌పై ఆరోపణలు ముదురుతున్నాయి. ఈ నిర్మాణాల్లో ఆమె పాత్ర ప్రధానమని, తన విధుల్లో తీవ్రమైన నిర్లక్ష్యం ప్రదర్శించారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికలో పేర్కొంది. అంతేకాకుండా, ఆమెపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

సమాధానాల్లో వ్యత్యాసాలు

కమిషన్ విచారణలో బ్యారేజీల ప్రతిపాదనలను క్యాబినెట్ ముందు ఉంచారా అని అడిగినప్పుడు, మొదట స్మితా సభర్వాల్ "అవును" అని సమాధానం ఇచ్చారు. అయితే సంబంధిత జీవోలో ఆ వివరాలు లేవని గుర్తు చేసినప్పుడు, తన జవాబును మార్చి "నాకు తెలియదు" అని చెప్పినట్లు నివేదిక వెల్లడించింది. ఈ వైఖరి ఆమె సమాధానాల్లో స్పష్టతలేమి ఉన్నట్లు కమిషన్ గమనించింది.

వాదనలు, ఆధారాలు

విచారణ సమయంలో స్మితా సభర్వాల్ ఈ నిర్మాణాల ప్రణాళిక లేదా నాణ్యత నియంత్రణలో తనకు సంబంధం లేదని వాదించారు. అయితే ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి హోదాలో ఆమె నీటిపారుదల శాఖకు పలు లేఖలు పంపిన రికార్డులు, అధికారులతో సమీక్షలు నిర్వహించిన ఆధారాలు కమిషన్ ఎదుట ఉంచబడ్డాయి. దీంతో ఆమె వాదనలు తప్పుడు అని నిర్ధారించబడింది.

నిర్లక్ష్యంపై స్పష్టమైన విమర్శలు

కమిషన్ తెలిపిన వివరాల ప్రకారం, మొత్తం 11 ప్రశ్నలకు సమాధానం ఇవ్వమని అడిగినప్పటికీ, చాలా సందర్భాల్లో ఆమె "తెలియదు" అని తప్పించుకున్నారని పేర్కొంది. ముఖ్య పదవిలో ఉన్నప్పటికీ తన బాధ్యతలను సరిగా నిర్వర్తించలేదని, ప్రజా ప్రయోజనాలను విస్మరించిందని కమిషన్ కఠినంగా విమర్శించింది. ఈ ఆధారాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని, స్మితా సభర్వాల్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టమైన సిఫార్సు చేసింది.

# బెడిసి కొట్టిన ట్రంప్ టారిఫ్ వ్యూహం సైలెంట్‌గా షాక్ ఇవ్వబోతున్న భారత్!



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 2**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన 50% సుంకాలు ఎగుమతి రంగాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ సుంకాలు భారత వస్త్రాలు, రసాయనాలు, ఆభరణాలు, ఆక్వా రంగాలపై గణనీయమైన ఒత్తిడిని తెచ్చాయి. అయినప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సుంకాలపై బహిరంగంగా స్పందించకుండా, నిశ్శబ్దంగా వ్యూహాత్మక చర్చలకు పరిమితమయ్యారు. మోదీ కాళ్లబేరానికి వస్తాడని భావించిన ట్రంప్‌కు భంగాపాటే ఎదురైంది. ఇది భారత దీర్ఘకాలిక వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని గుర్తు చేసింది. భారత్ అమెరికా ఒత్తిడికి లొంగకుండా ఇతర దేశాలతో సంబంధాలను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తోంది. దీంతో సైలెంట్‌గా అగ్రరాజ్యానికి షాక్ ఇవ్వబోతోంది.

# గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి -సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

## -గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**సంగారెడ్డి: సెప్టెంబర్ 2 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మొట్టమొదటి సారిగా ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణపయ్యకు నిర్వహించిన పూజల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ... గణేష్ ని ఆశీస్సులతో నియోజకవర్గంలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నారు. సంగారెడ్డి జిల్లాలోనే నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. నాయి బ్రాహ్మణులకు ఎలాంటి సమస్య వచ్చినా అండగా నేనుంటానని హామీ ఇచ్చారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, కంది మాజీ జెడ్పిటిసి కొండల్ రెడ్డి, మాజీ టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు నాగభూషణం, పట్టణ గౌరవ అధ్యక్షులు దత్తాత్రేయ, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, కమిటీ సభ్యులు పెంటయ్య, గోపాల్, సంగన్న, రాజు, పాండు, శేఖర్, కిరణ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# వరద మృతుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం పరిహారం

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

సెప్టెంబర్ 2 రూ.5 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని రేవంత్ ఆదేశం మృతిచెందిన పశువులకు పరిహారం ఇవ్వాలని నిర్ణయం కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలన్న రేవంత్ భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి సమగ్ర నివేదిక కేంద్రానికి అందజేయాలన్న సీఎం రేవంత్



# టీటీడీకి ఎమ్మెల్యే రాజాసింగ్ అభినందనలు

**హైదరాబాద్ నివాస్ న్యూస్**



సెప్టెంబర్ 2 తిరుమల తిరుపతి దేవస్థానానికి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అభినందనలు తెలిపారు. తిరుపతి దేవస్థానంలోకి ఎవరైనా వేరే మతానికి చెందిన వారు టోపీ ధరించి మతప్రచారం చేయడానికి వస్తే, వారిపై టీటీడీ అధికారులు చర్యలు తీసుకుంటారని... ఇది మంచి నియమమని ఉద్ఘాటించారు. ఈ మేరకు రాజాసింగ్ ఓ ప్రకటన విడుదల చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైల దేవస్థాన రక్షణ కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. ముస్లింలు శ్రీశైలం పవిత్ర స్థలంలో తలపాగాలు ధరించి ఎందుకు తిరుగుతున్నారని ప్రశ్నించారు. వారిపై ఏపీ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. ఈ నిర్లక్ష్యంతో భవిష్యత్తులో ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతోందని చెప్పుకొచ్చారు. శ్రీశైలం పుణ్యక్షేత్రం ప్రాంతం అపవిత్రం చేయకుండా ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రాజాసింగ్ సూచించారు..

# చెట్లు నరికితే.. ఒక్కో వృక్షానికి రూ. లక్ష జరిమానా - సుప్రీంకోర్టు సంచలన తీర్పు




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 2**

చెట్లను నరకడం పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తుంది. దీనివల్ల వాతావరణంలో మార్పులు చోటుచేసుకుని.. వర్షాలు సరిగ్గా పడవు వాయు కాలుష్యం పెరుగుతుంది. ప్రజలు అనారోగ్యం పాలవుతారు. అందుకే చెట్లను నరకడం నేరం. ప్రతి ఒక్కరికీ పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ఉంది. చెట్లను నాటి.. వాటిని సంరక్షించాలి. పర్యావరణాన్ని కాపాడితే మన భవిష్యత్తును మనం కాపాడుకున్నట్లేనని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది.

చెట్లు నరకడం మనిషిని చంపడం కంటే దారుణమని, పర్యావరణానికి నష్టం కలిగించే వారిపై దయ చూపరాదని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది అక్రమంగా చెట్లు నరికితే ఒక్కోదానికి రూ. 1 లక్ష జరిమానా విధించాలని స్పష్టం చేసింది

# ఈ నెలాఖరుకు సిఆర్‌డిఎ కార్యాలయం ప్రారంభం

తుళ్లూరు : రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం రాయపూడి వద్ద నిర్మిస్తున్న సిఆర్‌డిఎ ప్రధాన కార్యాలయాన్ని ఈనెలాఖరుకు ప్రారంభిస్తామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ సూచన ప్రాయంగా చెప్పారు. అమరావతి అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ (ఎడిసిఎల్) చైర్ పర్సన్ డి.లక్ష్మీపార్థసారథితో కలిసి సిఆర్‌డిఎ ప్రధాన కార్యాలయాన్ని మంత్రి నారాయణ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెలాఖరుకు భవనం నిర్మాణం పూర్తి చేసి అప్పగిస్తామని నిర్మాణ సంస్థ ప్రతినిధులు చెప్పారని తెలిపారు. 3 లక్షల చదరపు అడుగులలో సిఆర్‌డిఎ కార్యాలయం, మరో లక్ష 60 వేల చదరపు అడుగుల్లో కొన్ని షెడ్‌ల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. 2014–19లోనే కార్యాలయం పనులు చాలావరకూ పూర్తయ్యాయని, వైసిపి ప్రభుత్వం మూడుముక్కలాటతో నిర్మాణాలు మధ్యలో నిలిచిపోయాయని అన్నారు. సిఆర్‌డిఎ కార్యాలయానికి అమరావతి నుంచి విజయవాడ వెళ్లాల్సి రావడం, కొన్ని మున్సిపల్ డిపార్టుమెంట్లు మంగళగిరి, తాడేపల్లిలో ఉండడం వల్ల పలు ఇబ్బందులు పడాల్సివస్తోందన్నారు. భవనాన్ని ప్రారంభించాక టౌన్ ప్లానింగ్, ఎడిసి, మెప్మా, స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ భారత్, మున్సిపల్ మినిస్ట్రీ, డైరెక్టరేట్ తదితర విభాగాలన్నీ సిఆర్‌డిఎ కార్యాలయంలోకి వస్తాయని మంత్రి వెల్లడించారు.

# 2,13,500 పించన్ల సొమ్ముతో సచివాలయం ఉద్యోగి పరార్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 2**

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ సొమ్ము రూ.2,13,500తో సచివాలయం ఉద్యోగి పరార్. తూర్పుగోదావరి జిల్లా రంగంపేట మండలంలోని చంద్రేడులో వెలుగు చూసిన ఘటన.

# ఏపీలో దివ్యాంగుల పెన్షన్లు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 2**

కొత్తగా పెన్షన్ల పునః పరిశీలన మరియు నోటీసులు తాత్కాలికంగా నిలుపుదల

ఇప్పటికే అప్పీల్ చేసుకున్న వారికి ఆలస్యం కాకుండా త్వరగా వైకల్య నిర్ధారణ పరీక్షలు పూర్తి చేసేందుకు ఈ మేరకు నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం.

# వెండితెరపై అభిమానులను పవర్ స్టార్ గా అలరించారు.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 2**

జనహితమే అభిమతంగా రాజకీయాల్లో ప్రవేశించి పీపుల్ స్టార్ గా ఎదిగారు ప్రజల కోసం తగ్గుతారు.. ప్రజాస్వామ్యాన్ని గెలిపించేందుకు నెగ్గి తీరుతారు. సొంత తమ్ముడు కంటే ఎక్కువగా నన్ను పవన్ అభిమానిస్తారు. అండగా నిలిచిన పవనన్నకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు : మంత్రి నారా లోకేష్

# మేడారం మిస్టరీకి ఏడాది



**ములుగు జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 2**

ములుగు క్లౌడ్ బరస్ట్ అనేది ఇప్పుడు పదే పదే వినిపిస్తున్న పేరు. గతేడాది అది చాలా మందికి తెలియదు. మేడారం అడవుల్లో గతేడాది ఆగస్టు 31న ఒక్కసారిగా 332 హెక్టార్లలో టోర్నడో కారణంగా అడవి ధ్వంసమైంది. అదే ఏడాది భూకంపం రావడంతో ఏదో జరిగిందని అనుకున్నారు. ఇప్పుడు ఉత్తర భారతంలో విధ్వంసం చూస్తుంటే గతేడాది మేడారంలో జరిగినదానికి కూడా క్లౌడ్ బరస్టే కారణమని అధికారులు అంచనాకు వచ్చారు. సరిగ్గా ఇదీ జరిగి ఏడాది అయినది

# పవన్ కళ్యాణ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన చిరంజీవి.




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 2**

దీర్ఘాయుష్మాన్ భవ అంటూ తమ్ముడు పవన్‌ను దీవించిన చిరంజీవి. చలనచిత్ర రంగంలో అగ్రనటుడిగా, ప్రజా జీవితంలో జనసేనానిగా ఎదిగారు. ఏపీ ఉప ముఖ్యమంత్రిగా ప్రజలకు నిరంతర సేవలందిస్తున్నారు. ప్రజా సేవలో పవన్ చూపుతున్న అంకితభావం చిరస్మరణీయం ప్రజలందరి ఆశీస్సులతో నిండు నూరేళు ఆయురారోగ్యాలతో ఉండాలి. ప్రజలకు మార్గదర్శకుడిగా నిలవాలని పవన్‌ను ఆశీర్వదిస్తున్నా చిరంజీవి

# ఏసీబీ కస్టడీకి ఐపీఎస్ అధికారి సంజయ్



**విజయవాడ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 2**

జిల్లా జైలు నుంచి కస్టడీకి తీసుకున్న ఏసీబీ అధికారులు ఫైర్ సేఫ్టీ నిధుల దుర్వినియోగం కేసులో ఏసీబీ విచారణ వైద్య పరీక్షల తర్వాత ఏసీబీ కార్యాలయానికి సంజయ్. సా.5 గంటల వరకు కొనసాగనున్న ఏసీబీ విచారణ.

# సిబీఐ కి వామన్ రావు దంపతుల హత్య కేసు?



**హైదరా బాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 2**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల వద్ద 2021 ఫిబ్రవరి 17న అతి దారుణంగా హత్య చేసిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది, ఈ కేసులో పలువురిని అరెస్టు చేయగా.. అయితే ఈ కేసు దర్యాప్తు ఇంకా కొనసాగు తుంది,ఈ కేసు దర్యాప్తు సిబీఐ కి అప్పగించాలని కోరుతూ వామన్ రావు, తండ్రి గట్టు కిషన్ రావు, సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో దర్యాప్తు బాధ్యతల ను సిబిఐ కి అప్పగిస్తూ. ఆగస్టు 12న సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది, లాయర్లు వామన్ రావు దంపతుల హత్య కేసులో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సిబీఐ కేసు నమోదు చేసి సెక్షన్ 120 బి, 341, 302, 34,కింద సిబిఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుంది, ఎఫ్ఐఆర్ లో నిందితులు వసంతరావు, కుంట శ్రీనివాస్, అక్కపాక కుమార్ లను చేర్చింది.

# పెండ్లి సంబంధం చూస్తానంది. ఇల్లుమొత్తం దోచేసింది



**బెల్లంపల్లి నివాస్ న్యూస్ సెప్టెంబర్ 2**

బెల్లంపల్లి మీకు తెలిసిన వాళ్లు ఉంటే చెప్పండి... నేను పెండ్లి సంబంధాలు చూస్తానని చెప్పడంతో వారు నమ్మారు.. అయితే ఇంట్లో వాళ్ళను పెళ్లి సంబంధం పేరుతో బయటకు పంపిన ఓ మహిళ ఇంట్లో చోరీకి పాల్పడింది.. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని తాళ్లగురిజాలలో జరిగిన కొత్త తరహా చోరీ వివరాలు ఇలా ఉన్నాయి.. పుల్లగొర్ల పుష్పలత అనే మహిళ తాను పెండ్లి సంబంధాలు చూస్తానని చెబుతుండేది. దీంతో తాళ్లగురిజాలకు చెందిన ఇందూరి చంద్రశేఖర్ అనే వ్యక్తి తన తమ్ముడు మహేందర్ కి సంబంధం చూడమని చెప్పడంతో ఆమె సరేనని ఒప్పుకుంది. ఈ నెల 22న ఉదయం చంద్రశేఖర్ కి ఫోన్ చేసి మీ తమ్ముడికి మంచిర్యాలలో పెళ్లి సంబంధం చూశాను మీరందరూ కుటుంబ సభ్యులు మంచిర్యాలకు రావాలని చెప్పింది. దీంతో వారందరూ బయలుదేరి మంచిర్యాలకు వచ్చారు. తాను మాత్రం చంద్రశేఖర్ ఇంటికి వెళ్లింది. చంద్రశేఖర్ వాళ్ళ పాప ఇంటి దగ్గర ఉండడం గమనించి ఆమెను కిరాణం షాప్ కి పంపించింది. చంద్రశేఖర్ అమ్మానాన్న ఇంటి తాళం పగలగొట్టి బీరువా తాళం ఒక ఐరన్ రాడ్ తో ఓపెన్ చేసి అందులో ఉన్న బంగారు నెక్లెస్, 15,000 రూపాయలు దొంగతనం చేసింది...ఆ తర్వాత తీసుకొని బయటకు వచ్చేసి, గొల్లగూడ కన్నాలలోని ఆమె ఇంటికి వెళ్లింది. ఆదివారం ఉదయం దొంగిలిచిన బంగారు నెక్లెస్ బెల్లంపల్లిలో అమ్మేందుకు వెళ్తుండగా, తాళ్ల గురజాల ఎస్ఐ రామకృష్ణ, ఏఎస్ఐ బాబాజీ, కానిస్టేబుల్ తిరుమల ఆమెను అదుపులోకి తీసుకున్నారు. పుష్పలత వద్ద బంగారు నెక్లెస్, 15,000 రూపాయలు స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేశారు

# ప్రాణం పోసిన అభిమానం

**వనపర్తి జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్02**

సినిమా కథను తలపించే లా వనపర్తి జిల్లాలో ఒక అద్భుతం జరిగింది. ఓ వ్యక్తి చనిపోయాడనుకొని.. అంత్యక్రియలకు సిద్ధం చేయగా అభిమాన నాయకుడు అతడికి ప్రాణం పోశాడు. చాతీపై ఉన్న అభిమాన నాయకుడి పచ్చబొట్టును చూసి మాజీ మంత్రి అతడిలో కదలికను గుర్తించారు. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించగా ప్రాణాలు నిలిచాయి. చావు అంచుల కు వెళ్లిన వ్యక్తిని సదరు మాజీ మంత్రి దేవుడిలా వచ్చి కాపాడారంటూ స్థాని కులు కొనియాడుతున్నారు.

చనిపోయాడనుకున్న అభిమానిని బతికించిన నాయకుడు పచ్చబొట్టుతో ప్రాణాన్ని నిలబెట్టుకున్న బీఆర్ఎస్ కార్యకర్త

సినిమాను మించిన స్టోరీ లాగా ఉంది,సినిమాల్లో చూసే అద్భుతం నిజ జీవితంలో జరిగింది. చనిపోయాడని భావించిన ఒక వ్యక్తి.. అంత్యక్రియలకు సిద్ధమైన తర్వాత తిరిగి ప్రాణాలతో బయటపడ్డాడు.

అతని ఛాతీపై ఉన్న తన అభిమాన నాయకుడి పచ్చబొట్టే ఈ అద్భుతానికి కారణమైంది. వనపర్తి జిల్లాలో జరిగిన ఈ సంఘ టన ఇప్పుడు చర్చనీయాం శంగా మారింది. వివరాల్లోకి వెళితే.. వనపర్తి పట్టణానికి చెందిన తైలం రమేష్ తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి వీరాభిమాని అయిన రమేష్.. తన అభి మానాన్ని చాటుకుంటూ ఛాతీపై ఆయన పచ్చబొట్టు వేయించుకున్నారు.

కొన్నాళ్లుగా హైదరాబాద్‌లో నివసిస్తున్న రమేష్.. మూడు రోజుల క్రితం వనపర్తిలోని పీర్లగుట్టలో ఉన్న తన బంధువుల ఇంటికి వచ్చారు.ఆదివారం అల్పాహారం తీసుకున్న తర్వాత రమేష్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కొద్దిసేపటికే స్పృహ తప్పిపోయి ఎటువంటి కదలికలు లేకపోవడంతో కుటుంబసభ్యులు, బంధువులు ఆయన చనిపోయారని నిర్ధారించు కున్నారు. విషాదంలో మునిగిపోయిన కుటుంబం, అంత్యక్రియ లకు ఏర్పాట్లు మొదలు పెట్టింది. రమేష్ మృత దేహంపై పూలమాల లు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

తన అభిమాన కార్యకర్త మరణ వార్త విని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి రమేష్‌ను చివరిసారి చూసేందుకు వెళ్లారు. అక్కడ పూలమాలల మధ్య నిశ్చలంగా ఉన్న రమేష్ దేహాన్ని చూస్తుండ గా.. నిరంజన్ రెడ్డి కళ్లు అతని ఛాతీపై ఉన్న తన పచ్చబొట్టుపై పడ్డాయి.




అదే సమయంలో.. రమేష్ ఛాతీ కొద్దిగా కదలడాన్ని గమనించిన నిరంజన్ రెడ్డికి అతడు ప్రాణాలతోనే ఉన్నాడనే అనుమానం వచ్చింది.వెంటనే స్పందించి రమేష్‌పై ఉన్న పూలమాల లు తొలగించారు. ఆయన పేరు పెట్టి గట్టిగా పిలవగా.. రమేష్ కనురెప్పలు కదిలించారు. దీంతో అందరిలో ఆశలు చిగురించాయి. తక్షణమే రమేష్‌ను స్థానిక ఆసుపత్రికి తరలించారు.

అక్కడ గంటసేపు చికిత్స అందించిన తర్వాత రమేష్ కళ్లు తెరిచారు. రమేష్ ఇంకా బతికున్నారని తెలియడంతో కుటుంబ సభ్యులు, బంధువులు ఆనందాశ్చర్యాలకు గురయ్యారు.వైద్యులు రమేష్‌ను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలిం చాలని సూచించారు.

ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు సమాచారం. చావు అంచుల నుంచి రమేష్‌ను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి దేవుడిలా వచ్చి కాపాడార ని కుటుంబ సభ్యులు, స్థానికులు భావిస్తున్నారు. అభిమానం కారణంగా వేయించుకున్న పచ్చబొట్టు, దైవంగా భావించిన నాయకుడి కంటికి పడటం.. ఆ నాయకుడే వచ్చి తనను బతికించడం అనేది నిజంగా ఒక అద్భుతమనే చెప్పాలి మరి!

# యూరియా కోసం రైతుల ఆందోళన!

**వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 2**

యూరియా ఎరువుల కొరతతో రైతులు ఆందోళన బాట పట్టారు. వరంగల్ జిల్లా నర్సంపేట నియోజ కవర్గం ఖానాపురం మండలం, బుదరావుపేట గ్రామంలోని రైతు వేదిక వద్ద మంగళవారం ఈ పరిస్థితి నెలకొంది. యూరియా కోసం ఎదురు చూసి విసిగిపోయిన రైతులు జాతీయ రహదారిపై రాస్తారోకోకు దిగారు. ఈ నేపథ్యంలో 365 జాతీయ రహదారిని దిగ్బంధించి, తమ నిరసనను వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా యూరియా అందుబాటులో లేకపోవడం వల్ల తమ పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, అధికారులకు తమ గోడు విన్నవించుకోవ డానికి, తక్షణమే యూరి యా సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ ఆందో ళన చేపట్టారు. యూరియా అందకపోతే తమ పంటలు ఎండిపోతాయని రైతులు వాపోతున్నారు.



# తెలంగాణ కొత్త డీజీపీ ఖరారు..! సజ్జనార్ బాధ్యతల మార్పు..?

**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 2**

తెలంగాణ ప్రస్తుత డీజీపీ జితేందర్ ఈ నెలాఖరున పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో కొత్త పోలీస్ బాస్ ఎవరనేదానిపై చర్చ మొదలైంది. కీలక విభాగాల్లో అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లపైనా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కసరత్తు మొదలు పెట్టింది. అందులో భాగంగా డీజీపీ నుంచి కీలక విభాగాల్లో మార్పులు తప్పవని తెలుస్తోంది. కాగా, కొత్త డీజీపీగా ప్రస్తుతం ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ఉన్న శివధర్ రెడ్డిని నియమించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆయన స్థానంలో ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్‌ను నియమించే అవకాశం ఉంది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ డీజీ సీవీ ఆనంద్‌ను అవినీతి



నిరోధక శాఖ (ఏసీబీ) డీజీగా బదిలీ చేసి, ఆయన స్థానంలో అదనపు డీజీపీ (శాంతిభద్రతలు) మహేశ్ భగవత్ పేరును ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు సమాచారం..

# బుధవారం రోజు సచివాలయానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**

సెప్టెంబర్ 2 సీఎం చంద్రబాబు నేతృత్వంలో స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ప్రజెంటేషన్ సమావేశంలో పాల్గొననున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. అనంతరం మంగళగిరి పార్టీ కార్యాలయానికి డిప్యూటీ సీఎం పవన్.

# రెండు కోట్లతో ఏర్పాటు చేసిన సెంటర్ లైన్ అడ్వాన్స్ స్మార్ట్ కిచెన్ ప్రారంభించిన మంత్రి నారా లోకేష్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 2**

దేశంలోనే తొలిసారిగా కమలాపురం నియోజకవర్గం సికె దిన్నె ఎంపిపి పాఠశాల ఆవరణలో రూ.2కోట్లతో ఏర్పాటుచేసిన సెంట్రలైజ్డ్ అడ్వాన్స్ డ్ స్మార్ట్ కిచెన్ ను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం ప్రారంభించారు. కమలాపురం 2, జమ్మలమడుగు 2, కడపలో 1 స్మార్ట్ కిచెన్ ను మంత్రి లోకేష్ వర్చువల్ గా ప్రారంభించారు. డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద ఈ 5 స్మార్ట్ కిచెన్ల ద్వారా 136 పాఠశాలలకు చెందిన 10,332 మంది విద్యార్థులకు 13 ప్రత్యేక వాహనాల్లో ఆహారాన్ని పంపిస్తారు

# ఏపీలో నేటి మధ్యాహ్నం నుంచి డీఎస్సీ రెండో విడత సర్టిఫికెట్ల పరిశీలన



**అమరావతి నివాస్ న్యూస్ సెప్టెంబర్ 2**

మెగా డీఎస్సీకి సంబంధించిన రెండో విడత సర్టిఫికెట్ల పరిశీలన మంగళవారం మధ్యాహ్నం నుంచి చేపట్టాలని పాఠశాల విద్యాశాఖ ప్రాథమికంగా నిర్ణయించింది. మొదటి విడత సర్టిఫికెట్ల పరిశీల నలో తిరస్కరణకు గురైన వారి స్థానంలో కొత్తవారికి, ప్రత్యేక విద్య ఉపాధ్యాయ అభ్యర్థులు, గతంలో కాల్ లెటర్లు రాకుండా మిగిలిన పోస్టులకు కాల్ లెటర్లు విడుదల చేయనుంది. కాల్ లెటర్లు జారీ చేసిన అనంతరం మంగ ళవారం మధ్యాహ్నం నుంచి బుధవారం వరకు సర్టిఫికెట్ల పరిశీలన చేపట్టనుంది. ఒకవేళ కాల్ లెటర్ల జారీ ఆలస్యమైతే బుధవారం ఉదయం నుంచి సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడతలో సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరయ్యే అభ్యర్థులు 900 మంది వరకు ఉండనున్నారు. దివ్యాంగ అభ్యర్థులు 120 మంది వరకు ఉండగా.. వైకల్యానికి సంబంధించిన సర్టిఫికెట్ల పరిశీలనకు మెడికల్ బోర్డుకు వెళ్లాల్సి ఉంటుంది. రెండో విడత సర్టిఫికెట్ల పరిశీలనలో ఎవరైనా తిరస్కరణకు గురైతే వారి స్థానంలో కొత్త వారికి మూడో విడతలో కాల్ లెటర్లు జారీ చేస్తారు.

# రోడ్డు ప్రమాదంలో తండ్రీకొడుకు దుర్మరణం

ఫిరంగిపురం : రోడ్డు ప్రమాదంలో తండ్రీ కొడుకు దుర్మరణం పాలైన ఘటన మండలంలోని మేరికపూడిలో గుంటూరు – కర్నూలు రహదారిపై మంగళవారం జరిగింది. స్థానికులు వివరాలు ప్రకారం.. నరసరావుపేట డిపోకు చెందిన ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు గుంటూరు నుంచి నరసరావుపేట వెళుతోంది. మేరికపూడికి చెందిన రుసుం భార్గవ్ (25), అతని తండ్రి వెంకటేశ్వర్లు (70) ద్విచక్ర వాహనంపై నరసరావుపేట వైపు వస్తున్నారు. బస్సు మేడికపూడి గ్రామంలోకి వెళ్తున్న క్రమంలో ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్న భార్గవ్ వేగంగా వచ్చి బస్సును ఢకొట్టాడు. బైక్‌పై ఉన్న తండ్రీకొడుకులిద్దరూ కిందపడడంతో భార్గవ్ అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాలపాలైన వెంకటేశ్వర్లును 108 ద్వారా నరసరావుపేట ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా కొద్దిసేపటికి మృతి చెందారు. మృతదేహాలను నరసరావుపేటలోని ప్రభుత్వాస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఘటనా స్థలిని ఫిరంగిపురం ఎస్ఐ శ్రీనివాసరావు పరిశీలించి కేసు నమోదు చేశారు. అవివాహితుడైన భార్గవ్ ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తూ వ్యవసాయంలో తండ్రికి చేదోడు వాదోడుగా ఉ ంటున్నాడు. వీరి సొంతూరు పల్నాడు జిల్లా నకరికల్లు మండలంలోని కుంకలగుంట కాగా కొన్నేళ్లుగా మేరిపూడిలో నివాసం ఉంటున్నారు.

# లండన్‌లో రోడ్డు ప్రమాదం!

## ఇద్దరు హైదరాబాద్ యువకులు దుర్మరణం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 2**

పర దేశమైనా లండన్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తెలుగు విద్యార్థులు మృతిచెందగా, మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వినాయక నిమజ్జనం వేడుకల్లో పాల్గొని తిరిగి వస్తుండగా రెండు కార్లు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతులు హైదరాబాద్‌కు చెందిన తర్రె చైతన్య, రిషితేజగా గుర్తించారు. లండన్‌లో నివాసం ఉంటున్న కొంతమంది తెలుగు విద్యార్థులు వినాయక నిమజ్జనంలో పాల్గొని తిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. వీరి కారును వేరొక కారు వేగంగా వచ్చి ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న చైతన్య, రిషితేజ అక్కడికక్కడే మృతిచెందారు. ఇద్దరూ హైదరాబాద్‌లోని నాదర్‌గుల్, ఉప్పల్ ప్రాంతాలకు చెందినవారు. ఈ ప్రమాదంలో గాయ పడిన మరో ఐదుగురిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. బాధితులంతా తెలుగు రాష్ట్రాలకు చెందినవారేనని సమాచారం. ఈ ఘటనతో హైదరాబాద్‌లో విషాదం నెలకొంది. మృతుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు అధికారులు తెలిపారు

# డీజే సౌండ్ కి ఒకరు బలి.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 2**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం చిన్నగాడవిల్లి గ్రామపంచాయతీ పరిధి లంకశెట్టిపేటలో విషాదం నెలకొంది. గణపతి నిమజ్జనంలో డీజే సౌండ్కు డ్యాన్స్ చేస్తూ గుత్తుల ప్రసాద్ (37) అనే యువకుడు ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. వెంటనే అతడిని అమలాపురం కిమ్స్ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు ఈ ఘటనతో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# చిన్నపిల్లలు ఆడుకునే టాయ్ మనీ (కార్టూన్ పేపర్స్) ను డబ్బులుగా చూపించి మోసాలకు పాల్పడుతున్న నలుగురు వ్యక్తులు అరెస్ట్ చేసిన సిరిసిల్ల పోలీసులు



**సిరిసిల్ల నివాస్ న్యూస్ సెప్టెంబర్ 2**

శ్రీనివాస్,సంతోష్,రమేష్,నరేష్ అనే నలుగురు వ్యక్తులు హైదరాబాద్ లోని గుర్తు తెలియని వ్యక్తి వద్ద చిన్న పిల్లలు ఆడుకునే టాయ్ మనీని తీసుకొని వచ్చి వర్జినల్ నోట్ల మధ్య మధ్య లో పెట్టి షాపింగ్ చేసిన సమయాల్లో బిల్ కడుతు ప్రజలను మోసం చేయాలనే ఉద్దేశ్యంతో సిరిసిల్లకు రాగా గాంధీ చౌక్ వద్ద తిరుగుతుండగా నమ్మదగిన సమాచారం మేరకు ఈరోజు సిరిసిల్ల పట్టణ పరిధిలోని గాంధీ చౌక్ వద్ద అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి టాయ్ మని 14కట్టలు గల 500 టాయ్ నోట్స్, ఒక కార్ ,05మొబైల్ ఫోన్స్ ,21,000/- రూపాయల నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు.

# రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ట్రోలింగ్ పాయింట్స్

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**

సెప్టెంబర్ 2 దేశంలోనే తొలిసారిగా కడపజిల్లా సికె దిన్నె ఎంపీపీ హైస్కూలులో అడ్వాన్స్ స్మార్ట్ కిచెన్ ను ప్రారంభించిన రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్. సికె దిన్నె స్మార్ట్ కిచెన్ నుంచి 1787 మంది విద్యార్థులకు భోజనం తయారీ, పంపిణీ. కమలాపురం నియోజక వర్గంలో 2, జమ్మలమడుగు 2, కడపకు చెందిన ఒక స్మార్ట్ కిచెన్ ను వర్చువల్ గా ప్రారంభించిన మంత్రి లోకేష్. ఈ 5 స్మార్ట్ కిచెన్ల ద్వారా 136 పాఠశాలల్లోని 10,323 మందికి శు చికరమైన భోజనం తయారీ, ప్రత్యేక వాహనాల ద్వారా పంపిణీ. డిసెంబర్ నాటికి జిల్లా వ్యాప్తంగా 11 మండలాల్లో



33అడ్వాన్స్ స్మార్ట్ కిచెన్ ప్రారంభిస్తామని వెల్లడి. కడపజిల్లాలో 33 స్మార్ట్ కిచెన్ల ద్వారా 1,24,689 మంది విద్యార్థులకు రుచి, శుచితో కూడిన భోజనం అందిస్తామన్న మంత్రి లోకేష్.

# రాజమండ్రి జైల్లో ఎంపీ మిథున్ రెడ్డితో మాజీ మంత్రి పేర్ని నాని ములాఖత్

## అక్రమ కేసులో ఇరికించి అరెస్ట్ చేశారని ప్రభుత్వంపై నాని విమర్శ

## పెద్దిరెడ్డి కుటుంబాన్ని మానసికంగా దెబ్బతీసే కుట్ర అని ఆరోపణ

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**

సెప్టెంబర్ 2 లిక్కర్ స్కామ్ కేసులో రాజమండ్రి కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న రాజంపేట వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని ఆ పార్టీ కీలక నేత, మాజీ మంత్రి పేర్ని నాని కలిశారు. ములాఖత్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మిథున్ రెడ్డిని అరెస్ట్ చేసి 40 రోజులు గడుస్తున్నా, ఇంతవరకు ఒక్కరోజు కూడా ఎందుకు కస్టడీకి తీసుకోలేదని ప్రభుత్వాన్ని నిలదీశారు. కేవలం మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మానసికంగా కుంగదీయాలనే దురుద్దేశంతోనే మిథున్ రెడ్డిపై అక్రమ కేసు బనాయించి జైల్లో పెట్టారని పేర్ని నాని ఆరోపించారు. ఏపీ లిక్కర్ స్కామ్‌లో సహ నిందితులు చెప్పిన మాటల ఆధారంగా ఒక ఎంపీని అరెస్ట్ చేయడం రాజకీయ కక్ష సాధింపు చర్యేనని ఆయన మండిపడ్డారు. ఎన్ని కుట్రలు చేసినా, జైల్లో ఉన్నంత మాత్రాన మిథున్ రెడ్డి ధైర్యం కోల్పోరని స్పష్టం చేశారు.




త్వరలోనే ఆయన బయటకు వస్తారని, ఆ తర్వాత కూటమి ప్రభుత్వానికి రాజకీయంగా చుక్కలు చూపిస్తారని పేర్ని నాని హెచ్చరించారు. చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న పాపాలపై మిథున్ రెడ్డి ఎదురుదాడి చేస్తారని ఆయన వ్యాఖ్యానించారు. ఇదిలా ఉ ండగా, ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితులు దాఖలు చేసిన పలు పిటిషన్లపై ఏసీబీ కోర్టు విచారణను రేపటికి వాయిదా వేసింది. మిథున్ రెడ్డి పిటిషన్‌తో పాటు, జైల్లో ఆయనకు కల్పిస్తున్న సౌకర్యాలపై జైళ్ల శాఖ వేసిన రివ్యూ పిటిషన్‌పైనా రేపు విచారణ జరిపి ఆదేశాలు ఇస్తామని న్యాయస్థానం తెలిపింది. ఇదే కేసులో ఇతర నిందితులైన ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, గోవిందప్పల డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ల విచారణ కూడా రేపు వాయిదా పడింది.

# కవిత వ్యాఖ్యల వెనుక కాంగ్రెస్ ఉంది : ఎమ్మెల్యే పల్లా హాట్ కామెంట్స్

## కవిత సస్పెన్షన్‌పై జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

హైదరాబాద్ నివాస్ న్యూస్

సెప్టెంబర్ 2 పార్టీ కార్యకర్తల నిర్ణయం మేరకే కవితపై సస్పెన్షన్ వేటు పడిందని అన్నారు. పార్టీకి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకే పార్టీ ఈ నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో బీఆర్ఎస్‌కు ఎవరు నష్టం చేకూర్చినా ఇలాంటి చర్యలే ఉంటాయని అన్నారు. కేసీఆర్‌కు కొడుకు, అల్లుడు, బిడ్డా అంతా సమానమేనని తెలిపారు. కవిత పార్టీ నుంచి పోయినంత మాత్రానా పార్టీకి ఎలాంటి నష్టం లేదన్నారు. ఎన్నో ఆటుపోట్లను తట్టుకుని నిలబడిన పార్టీ, తెలంగాణ సాధించిన పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. రాష్ట్రంలో తప్పకుండా



మళ్లీ అధికారంలోకి వస్తామని, కవిత వ్యాఖ్యల వెనుక కాంగ్రెస్ పార్టీ ఉందని ఆరోపించారు. కల్వకుంట్ల కుటుంబాన్ని చీల్చేందుకు కుట్రలు చేశారని పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు..

# డివిజన్ పరిధిలోని కట్టమల్లన్న చెరువు దగ్గర వినాయక నిమర్జన ఏర్పాట్లు పరిశీలించిన కార్పొరేటర్..

వరంగల్ నివాస్ న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 2 వరంగల్ మహానగర పాలక సంస్థ 16వ డివిజన్ పరిధిలోని కట్టమల్లన్న చెరువు దగ్గర నిమర్జన ఏర్పాట్లు పరిశీలించి మైనింగ్,ఇరిగేషన్,మున్సిపల్ అధికారులతో సమీక్షించిన కార్పొరేటర్ సుంకరి.మనీషా శివకుమార్ ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా లో ఎనిమిది ప్రాంతాలలో వినాయక నిమర్జనం జరుగుతుంది.అందులో ఒకటి మన కట్టమల్లన చెరువు. వినాయక నిమర్జన ఏర్పాట్లు ఎలాంటి లోటు పాట్లు లేకుండా మున్సిపల్ శాఖ ద్వారా ఏర్పాట్లు చేయడం జరుగుతుంది అన్నారు. గతంలో మాదిరి రెండు క్రేన్ లు అందుబాటులో ఉంటాయని,మున్సిపల్ సివిల్, ఇరిగేషన్,పోలీసు,ఎలక్ట్రికల్,మెడికల్,శానిటేషన్



అధికారులు,సిబ్బంది అందుబాటులో ఉండి వినాయక నిమజ్జనం సజావుగా సాగేలా ఏర్పాట్లు చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో 16వ డివిజన్ బీ ఆర్ యస్ పార్టీ అధ్యక్షుడు పోగుల.సంజీవ,కీర్తి నగర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గోరుకంటి.లక్ష్మణ్ రావు మరియు స్థానిక బీ ఆర్ యస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..